జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం- ప్రజల కోసం
నల్లగొండ- సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
శనివారం | 2 | మార్చి | 2024 పేజీలు: 10

## వక్ఫ్ బోర్డు భూమిని అక్రమంగా కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవు
2





# అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం

### మున్సిపాల్టీల్లో పెండింగ్ పనులు సత్వరమే పూర్తి చేయాలి

### వేసవిలో మంచి నీటి ఎద్దడి నివారణకు చేపట్టాల్సిన చర్యలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులకు ప్రజా ప్రతినిధులకు దిశా నిర్దేశం

నల్లగొండ మార్చి 01(ప్రజాజ్యోతి): ప్రతినిధి :- హైదరాబాద్ సచివాలయంలో హుజూర్ నగర్, నేరేడు చర్ల, కోదాడ మున్సిపాల్టీలలో జరుగుతున్న పనులు మరియు వేసవిలో మంచి నీటి ఎద్దడి నివారణకు చేపట్టాల్సిన చర్యల పై మున్సిపాల్టీ అధికారులు, ట్రాన్స్కో అధికారులు, పబ్లిక్, హెల్త్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షుల తో నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మున్సిపాల్టీలో జరుగుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ కమిషనర్లు తెలియ జేశారు. వేసవిలో మంచి నీటి ఎద్దడి నివారణకు చేపట్టాల్సిన చర్యలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులకు ప్రజా ప్రతినిధులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రానున్న వేసవిలో మంచి నీటి ఎద్దడి నివారణకు అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు ..మిగతా 2లో

## ప్రజా పాలన సేవా కేంద్రాలు ప్రారంభం

**ఎంపీడీవో,మున్సిపాలిటీ కార్యాలయాలలో సేవా కేంద్రాలు**

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు.**



సూర్యాపేట కలెక్టరేట్, మార్చి 01(ప్రజాజ్యోతి): ప్రజాపాలన సేవా కేంద్రాలను సోమవారం నుండి ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు.చీఫ్ సెక్రటరీ వీడియోకాన్ఫ్రస్ అనంతరం జిల్లా కలెక్టర్ వెబ్ఎక్స్ ద్వారా సంబంధిత అధికారులతో వెబ్ ఎక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపీడీవో కార్యాలయాలలో శనివారం సాయంత్రం కల్లా ప్రజా పాలన సేవా కేంద్రాలను ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు.23 ఎంపీడీవో కార్యాలయాలలో ఈ -పంచాయతీ ఆపరేటర్లను డేటా ఎంట్రీ కార్యక్రమాన్ని చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.ప్రజాపాలన సేవా కేంద్రాలు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 వరకు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.అర్బన్ ప్రాంతాలలో సోమవారం నుండి ప్రజాపాలన కేంద్రాలు నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు సూర్యాపేట మున్సిపాలిటీలో ఐదు సేవా కేంద్రాలు తుంగతుర్తి మున్సిపాలిటీలో రెండు సేవా కేంద్రాలు కోదాడలో మూడు సేవా కేంద్రాలు ..మిగతా 2లో

### రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం కింద అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా

## అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా కృషి చేయాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి




భువనగిరి,మార్చ్ 1 (ప్రజాజ్యోతి): శుక్రవారం నాడు ఆమె డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రవిగుప్తా, రాష్ట్ర ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు,పోలీసు సూపరింటెండెంట్లతో ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటు,వాటి పనితీరు, అలాగే ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాల ద్వారా అర్హత కలిగిన వారందరు ప్రయోజనం,పొందేలా అన్ని ఎంపీడీఓ కార్యాలయాలు, మున్సిపల్ వార్డు ఆఫీసులలో సత్వరమే ప్రజాపాలన సేవా కేంద్రాలను వెంటనే నెల కొల్పాలని ఆదేశించారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ..మిగతా 2లో

## ఆరోపణలు.... ప్రత్యారోపణలు మానండి... ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టండి

**చెరువులు,కుంటలు నింపేందుకు ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలి**

**విలేకరుల సమావేశంలో జూలకంటి**

2



# ప్రజా పాలన సేవా కేంద్రాలు ప్రారంభం

**మొదటి పేజీ తరువాయి...**

హుజూర్నగర్ లో రెండు సేవా కేంద్రాలు నేరేడుచర్ల లో ఒక సేవా కేంద్రం ఏర్పాటు చేసి ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను సరైన వివరాలు నమోదు చేయని వారి కోసం ప్రజాపాలన సేవాకాంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు ఈ కేంద్రాల ద్వారా వారి పూర్తి వివరాలను డేటా ఏంటి ఆపరేటర్లకు తెలపాలని కలెక్టర్ సూచించారు ఈ కేంద్రాలు శాశ్వత ప్రతిపాదన పనిచేసే అవకాశాలు ఉన్నందున అన్ని సేవా కేంద్రాలలో ఇంటర్నెట్ సౌకర్యంతో పాటు కంప్యూటర్ ఏర్పాటు కొరకు ప్రతి మండలానికి 26వేల రూపాయలు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు.గతంలో నిర్వహించిన ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకోలేకపోయిన వారికోసం,కొత్త దరఖాస్తులు చేసుకునేందుకు వీలుగ అభయస్తం దరఖాస్తు ఫారాలను ప్రజాపాలన సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంచాలన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన సేవా కేంద్రాల నిర్వహణ అధికారులు అంకితభావంతో పనిచేయాలన్నారు ఈ వెబిక్స్ కార్యక్రమంలో జడ్పీసీఈఓ అప్పారావు మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు స్పెషల్ అధికారులు పాల్గొన్నారు.ముందుగా వేసవిలో నీటి ఎద్దడి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ మిషన్ భగీరథ అధికారులతో ఆదేశాలను జారీ చేశారు.జిల్లాలోని అన్ని మండలాలలో సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఆరోపణలు.... ప్రత్యారోపణలు మానండి...

## ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టండి

**చెరువులు,కుంటలు నింపేందుకు ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలి**

**విలేకరుల సమావేశంలో జూలకంటి**

మిర్యాలగూడ, మార్చి 01, (ప్రజాజ్యోతి): అధికార,ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకోవడం పైన ఉన్న శ్రద్ధ..... తాగు, సాగు నీరు అందక, అనేక సమస్యలతో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల పరిష్కారం పై దృష్టి పెట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతులు, కార్మికులు,సామాన్య ప్రజలు అనేక రకాల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అధికారపాలక పక్షం,ప్రతిపక్ష పార్టీలు వాటి సమస్యల పరిష్కారం కోసం దృష్టి పెట్టకుండా ప్రాజెక్టుల చుట్టూ తిరుగుతున్నారని, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ కాలం వెలబుచ్చుతున్నారని విమర్శించారు. వర్షాలు లేని కారణంగా భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని, చెరువులు కాలువలు ఎండిపోతున్నాయని, దాని ఫలితంగా పంట పొలాలు నీళ్లు లేక ఎండిపోతున్న పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీళ్లు లేకపోయినప్పటికీ కుడికాలువకు మూడు టీఎంసీలు నీటిని విడుదల చేయడం సరైనది కాదన్నారు. ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలో పంట పొలాలు ఎండిపోతున్న కాపాడలేని ప్రభుత్వం,కుడికాలువకు నీటిని విడుదల చేసుకుంటుంటే ఎలా ఊరుకుంటారని ప్రశ్నించారు. ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలు నింపాలని దాని ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. పంటలు ఎండిపోయి కష్టాల్లో ఉన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సూచించారు. ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో తిరుగాలన్నారు. పంటల బీమా అమలు కాకపోవడం నష్టపరిహార%శీ% ఇవ్వకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తక్షణమే రైతులను ఆదుకోవాలని కోరారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ప్రభుత్వ హామీ ఇచ్చిందని దానికి సమయం దగ్గర పడుతున్నందున వెంటనే ఆ ఆరు గ్యారంటీలు అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మిగిలిన రెండు పథకాలు కూడా వెంటనే అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి, భావండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి, సత్యనారాయణ రావు, వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం

**మొదటి పేజీ తరువాయి...**



చేపట్టాలన్నారు. నీరు సమృద్ధిగా ఉన్న బావులను, ట్యాంకర్లను లీజుకు తీసుకోవాలన్నారు. కోదాడ మున్సిపాల్టీలో యూ ఐ డి యఫ్ (అర్బన్ ఇన్ఫ్రాస్ట్రర్ డవలప్ మెంట్ ఫండ్స్) రూ 230 కోట్లతో అండర్ డ్రైనేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు చేయడం జరిగింద న్నారు. నేరేడు చర్ల, హుజూర్ నగర్, కోదాడ మున్సి పాల్టీల్లో పెండింగ్ పనులు సత్వరమే పూర్తి చేయాల న్నారు. మోడల్ కాలనీ నిర్మాణానికి అక్కడ ఉన్న డంపింగ్ యార్డు ను షిఫ్ట్ చేయాలన్నారు. 3ఫేజ్ విద్యుత్ సరఫరాను పునరుద్ధరణ చేయాలని, అవసం మైన ఇసుకను సమకూర్చుకోవాలన్నారు. మున్సిపాల్టీ భూముల విషయంలో కోర్టు లో ఓడిపోతే సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. మున్సిపాల్టీలో రోడ్ల నిర్మాణం విషయంలో విద్యుత్ శాఖ అధికారులు, మున్సిపల్ అధకారులు సమన్వ యంతో ముందుకు పోవాలన్నారు. చాలా చోట్ల రోడ్ల మధ్యలో విద్యుత్ స్తంభాలు తొలగించక పోవడం తో రోడ్డు నిర్మాణ పనులు నిలచి పోయాయని అట్టి సమస్యను పరిష్కరించి రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. హ్యాంగ్ అయిన విద్యుత్ లైన్ల ను, డ్యామేజ్ అయిన విద్యుత్ పోల్స్ ను వెంటనే మార్చాలని, ప్రజా ప్రతినిధులు సూచించిన పొడగింపు కు సంబంధించిన విద్యుత్ లైన్లను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. హుజూర్ నగర్ లో రింగ్ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. హుజూర్ నగర్ మెయిన్ రోడ్డు పైప్ లైన్, రోడ్డు పనులను నాణ్యతా ప్రమాణాలతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. హుజూర్ నగర్ లో బరేల్ గ్రౌండ్ ప్రదేశాన్ని సమగ్రంగా పరిశీలించి వెచ్చించిన నిధులకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. హుజూర్ టౌన్ హాల్ కేటాయించిన కోటి రూపాయల నిధులతో ప్రాధాన్యత గల పనులను చేపట్టి పూర్తి చేయాలన్నారు. హుజూర్ నగర్ గ్రంధాలయ పనులను పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు. కోదాడ మున్సి పాల్టీ పరిధిలో మిగిలిపోయిన ప్రధాన రోడ్ల వెడల్పు చేపట్టాలని, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని కోదాడ, నేరేడు చర్ల మున్సిపాల్టీ భవనాలు శిథిలావస్థకు చేరాయని, వాటి స్థానంలో నూతన భవనాలు మంజూరు చేయాలని, వార్డులో లో ఓల్టేజితో ఉన్న చోట్ల అదనంగా ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు చేయాలని తదితర సమస్యలను మున్సిపల్ చైర్మన్ లు, కౌన్సిలర్లు, పట్టణ అధ్యక్షులు మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సమీక్షా సమావేశం లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం కింద అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా**

# అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరేలా కృషి చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**



దరఖాస్తులు చేసుకోలేకపోయిన,అర్హులైన వారితో పాటు,దరఖాస్తులలో సరైన వివరాలు నమోదు చేయని వారి కోసం ప్రజాపాలన సేవా కేంద్రాలు పని చేయా లని సూచించారు.కేంద్రాలలో ఇంటర్నెట్, సదుపా యంతో కూడిన కంప్యూటర్ ఏర్పాటు చేస్తూ,డేటా ఎంట్రీ ఆపరేటర్ ను నియమించాలని,కార్యా లయాల పని దినాలలో ప్రతి రోజు ఉదయం10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ప్రజా పాలన సేవ కేంద్రాలు తెరిచి ఉంచాలన్నారు.ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకో లేకపోయిన వారి కోసం కొత్తగా దరఖాస్తులు చేసుకునేందుకు వీలుగా అభయ హస్తందరఖాస్తు ఫారాలను ప్రజాపాలన సేవా కేంద్రా లలో అందుబాటులో ఉంచాలని,అదే విధంగా సరైన రీతిలో వివరాలను పొందు పర్చలేకపోయిన దరఖాస్తు దారుల వివరాలను సరిచేస్తూ ఆన్లైన్లో అప్ డేట్ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ముఖ్యంగా వంట గ్యాస్ ఏజెన్సీ పేరు,వినియో గదారుడి నెంబరు,రేషన్ కార్డు వివరాలు,మొబైల్ నెంబరు తదితర వాటిని సరిచేస్తూ ఆన్లైన్లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఇంటర్మీడియట్ తో పాటు, త్వరలో ప్రారంభం కానున్న పదవ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.ఏ చిన్న తప్పిదాలు, అవాంఛనీయ ఘటనలకు సైతం తావు లేకుండా కట్టుదిట్టంగా వ్యవహ రించాలని,ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రాలలోకి సెల్ ఫోన్లను అనుమతించకూడ దని, కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా గట్టి చర్యలు చేపట్టాలని,నిర్లక్ష్యానికి తావిస్తూ,అక్రమాలకు ఆస్కారం కల్పించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.పరీక్షల నిర్వహణ తీరును అనునిత్యం సమీక్షిస్తూ,పరీక్షలు ముగిసేంత వరకు ఎంతో జాగరూకతతో వ్యవహరించాలని కలెక్టర్లకు సూచించారు.ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, కాపీయింగ్ జరిగేందుకు అవకాశం ఉన్న సెంటర్ల వద్ద అదనపు సిబ్బందిని నియమించాలని పోలీస్ కమిషనర్లు,ఎస్పీలకు సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే, డిప్యూటీ పోలీస్ కమీషనర్ రాజేష్ చంద్ర,జిల్లా విద్యా శాఖ అధికారి కే.నారాయణ్ రెడ్డి,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సి.రమణి,అధికారులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు భూమిని అక్రమంగా కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవు

**వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం, వక్ఫ్ బోర్డు సీఈఓ,డి ఎస్ పీ ఖాజా మొయినొద్దీన్**

భువనగిరి,మార్చ్ 1, (ప్రజాజ్యోతి): భువనగిరి పట్టణంలోని పాషాహి ఆశురా□నా,పీర్ల కొట్టానికి చెందిన వక్ఫ్ బోర్డు భూమి పట్టణంలోని భారత్ టాకీస్ ఎదురుగా గల 963 సర్వే నెంబర్లు ఎకరం,18 గుంటల ఉన్నది.అందులో కొందరు అక్రమంగా,నిరుపేద ముస్లిం మైనార్టీల కు వక్ఫ్ బోర్డు భూమి లీజ్ కు ఇప్పిస్తామని వక్ఫ్ బోర్డు, అధికారుల పేరుతో ఒక్కొక్కరి నుండి సుమారు3 లక్షల రూపాయలు,నుండి 6లక్షల వరకు కొందరు,ల్యాండ్ గ్రాబర్స్ వసూలు చేశారని,పేద వారికి వక్ఫ్ బోర్డు ద్వారా లీజ్ లెటర్లు, వచ్చాయని ప్రచారం చేసి శు క్రవారం జేసీబీ లతో భూమి చదును చేస్తు న్నారని స్థానిక 28వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్,వక్ఫ్ బోర్డు సీఈఓ చైర్మన్ దృష్టికి,తీసుకురాగా, స్పందించిన అధికారులు వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ గా నన్ను భువనగిరి కి వెళ్లి,అక్రమ పద్ధతిలో వక్ఫ్ బోర్డు భూమిలో పనులు జరుగుతున్నాయని వాటిని నిలిపివేసి వారిపై పోలీస్ కంప్లైంట్ ఇవ్వాలని సూచించారని తెలిపారు.

ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ హయ్యూమ్ ఖాన్ పాషాహి ఆశిరా□నా పీర్ల కొట్టానికి చెందిన 963 సర్వేనెంబర్ లో వక్ఫ్ బోర్డు తరపున ఎవ్వరికి లీజు కానీ పట్టాలు కానీ ఇవ్వలేదని, తెలిపారు.అక్రమంగా కబ్జా జరిగిన ప్రదేశాన్ని స్థానిక పోలీసులతో కలిసి పరిశీలిం చానని వాస్తవంగా కొందరు అక్కడ అక్రమ కబ్జాలు చేస్తున్నారని,గ్రహించి వెంటనే అక్కడ ఉన్నటువంటి ట్రాక్టర్ ని పోలీసుల సహకారం తో సీజ్ చేసి స్థానిక పోలీసులకు అప్పజెప్పడం జరిగిందని అన్నారు.అదే భూమిలో గతం లో కొందరు ల్యాండ్ గ్రాబర్స్ చొరబడి కబ్జా చేయడానికి ప్రయత్నించి విఫలయత్నం చేశారని పోలీసుల మరియు స్థానికుల సహాయంతో ఆ యొక్క భూమిలో వక్ఫ్ బోర్డ్ కు సంబంధించిన సూచిక బోర్డులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఇప్పుడు అదే రీతిలో కొంతమంది ల్యాండ్ గ్రాబర్స్ అక్రమంగా వక్ఫ్ బోర్డు భూమిలో చొరబడి కబ్జా చేసేందుకు ప్రయత్ని స్తున్నారని వారిపై వెంటనే స్థానిక పోలీసులకు కంప్లైంట్ ఇచ్చి వారిపై ఎఫ్ ఐ ఆర్ లు నమోదు చేయాలనీ కంప్లైంట్ ఇచ్చామని వారు తెలిపారు. అలాగే వక్ఫ్ బోర్డు కు సంబంధించిన భూమిలో నేటి నుండి ఎవరైనా వెళితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తామని తెలిపారు.

**తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు సీఈఓ,వివరణ**

తెలంగాణ రాష్ట్ర బోర్డు సీఈఓ ఖాజా మొయినుద్దీన్ మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో ఉన్నటువంటి 963సర్వే నెంబర్ గల వక్ఫ్ బోర్డు భూమిలో ఎవ్వరికి కూడా వక్స్ బోర్డ్,ద్వారా పట్టాలు మంజూరు చేయలేదని గతంలో కొంతమంది, అక్రమంగా అక్కడ పాత గృహాలు ఉన్నట్టు అధికారులకు తప్పు దోవ పట్టించి అక్రమంగా దొంగ పట్టాలు పొందారని,ఆ అక్రమ పట్టాలను క్యాన్సల్ చేయడం జరిగిందని, వారు అన్నారు.ఒకవేళ అక్రమంగా ఎవరైనా వక్ఫ్ బోర్డు భూములలో ప్రవేశించి కబ్జాలకు పాల్పడితే వారిపై వక్ఫ్ ఆక్ట్ 1995 ప్రకారం కఠిన చర్యలు తీసుకొని పోలీస్ కేసులు నమోదు చేయిస్తామని అన్నారు.





**స్థానిక వార్డు కౌన్సిలర్ వివరణ**

భువనగిరి పట్టణ 28వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ కైరం కొండ వెంకటేష్ మాట్లాడుతూ పట్టణంలోని నిరుపేద ముస్లిం మైనార్టీలు పెళ్లిళ్లు చేసు కోవడానికి ప్రయివేట్ ఫంక్షన్ హాల్ లో లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని పేద వారు లక్షల రూపాయలు చెల్లించే స్తోమత లో లేరని పేద వారి కొరకు నూతన మైనార్టీ ఫంక్షన్ హాల్ ని ఏర్పాటు చేయాలని వక్ఫ్ బోర్డు అధికారులను కోరడం జరిగిందని,అన్నారు.పట్టణంలో ఉన్నటువంటి వక్ఫ్ బోర్డు పీర్ల కొట్టానికి చెందిన సంబందించిన భూమిలో కబ్జాలు జరిగిన విషయాన్ని వక్ఫ్ బోర్డు అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు.అలాగే భువనగిరి పట్టణ నిరుపేద ముస్లిం మైనార్టీలు వివాహాలు ఫంక్షన్స్ చేసుకునే విధంగా ఫంక్షన్ హాల్ ను ఏర్పాటు చేయాలని,తమ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో చర్చించి నిరుపేదల కొరకు ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం లో భువనగిరి పట్టణ పోలీసులు అధికారులు పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయం తోటే రైతులకు అధిక లాభాలు

**శాస్త్రవేత్తలు...... డి నరేష్. ఏ కిరణ్. ఆదర్శ్**



తుంగతుర్తి మార్చి01 (ప్రజా జ్యోతి): ప్రకృతి వ్యవసాయం లో రైతులు పలు సూచనలు పాటించినట్లయితే అధిక దిగుబడులతో అధిక లాభాలు సాధించవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని రావులపల్లి తండాలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రస్తుతం రైతులు ఎరువులు మరియు క్రిమిసంహారిక మందులు అధిక మోతాదులో వాడటం వలన రైతులకు ఖర్చు పెరిగి ఆదాయం తగ్గిపోతున్నదని అన్నారు. కావున రైతులు సేంద్రియ మరియు ప్రకృతి వ్యవసాయం చేయడం వలన ఖర్చు తగ్గి, నేల ఆరోగ్యం పెంపొందుతుందని తెలిపారు. సేంద్రియ వ్యవసాయంతో పండించే పంటకు అధిక ధర కూడా వస్తుందని తెలియజేశారు. కే.వి.కే లో ప్రకృతి వ్యవసాయంపై చేస్తున్న వివిధ శిక్షణ కార్యక్రమాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. సహజ వ్యవసాయంలో పాటించ వలసిన పద్దతులు సేంద్రీయ జీవన ఎరువుల వాడకం లాభాల గురించి వివరించారు. సమగ్ర సస్యరక్షణ పద్ధతుల వల్ల పర్యావరణానికి మేలు కలగడమే కాకుండా రైతులకు రసాయన ఎరువులు పురుగు మందులు వాడటం ను చాలా వరకు తగ్గించుకోవచ్చు నని తెలియజేశారు. అదేవిధంగా ప్రకృతి వ్యవసాయం ద్వారా ఖర్చు తగ్గించుకోవచ్చు మరియు నెలసారం పెరుగుతుందన్నారు, పచ్చి రొట్టె ఎరువులు యొక్క ఉపయోగాల గురించి తెలియజేశారు. సేంద్రియ పద్ధతిలో కూరగాయల పెంపకం, వేసవి లో వేసుకోవాల్సిన పంటలు గురించి తెలిపారు సమగ్ర సస్యరక్షణలో భాగంగా జిగురు అట్టలు, లింగాకర్షణ బుట్టలు మరియు దీపపు ఎరలు గురించి తెలిపారు. వివిధ రకాల కషాయాల ద్రావణుల తయారీ విధానం మరియు వాడకంను తెలిపారు.

ఉద్యాన విభాగం సబ్సిడీ సంబంధించి మరియు ఆయిల్ పామ్ సబ్సిడీ గురించి మామిడి తోటల్లో యజమాన్య పద్ధతులను ప్రస్తుతం వరిలో తీసుకోవాల్సిన యజమాన్య పద్ధతుల గురించి వివరించారు కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డి.నరేష్, %ఎష్ట్ర%. నరేష్,డి ఆదర్శ్, ఎ.కిరణ్. వి.స్రవంతి, మండల ఉద్యాన అధికారిని మరియు సిహేచ్. శ్రీజన వ్యవసాయ విస్తరణ అధికారిని, రైతులు తదితరలు పాల్గొన్నారు.



## 2న రాచకొండ శివాలయం హుండీ లెక్కింపు

సంస్థాన్ నారాయణపురం, మార్చి 01, (ప్రజాజ్యోతి) : రాచకొండ లోని శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవాలయం ( శివాలయం) హుండీ లెక్కింపు ఈ నెల రెండున జరపనున్నట్లు ఎండోమెంట్ అధికారి వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమానికి స్థానిక తహసిల్దార్ ఎం కృష్ణ, ఎస్సై జగన్, స్థానిక ప్రజాప్రతినిధులు భక్తులు హాజరుకావాలని ఆయన కోరారు.

## సిసి రోడ్ నిర్మాణ పనులు ప్రారంభం

నడిగూడెం, మార్చి1, ప్రజా జ్యోతి: మండలం లోని శ్రీరంగాపురం గ్రామంలో సిసి రోడ్ నిర్మాణ పనులను ఎంపీటీసీ శెట్టి జ్యోతి సతీష్ ప్రారంభించారు. శుక్రవారం మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో 1,4,5,8 వార్డులలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు పది లక్షల రూపాయలతో చేపట్టే సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి ల సహకారంతో గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గోపాలదాసు గోవిందు, మాజీ సర్పంచ్ లంజపల్లి నాగేశ్వరరావు, నాయకులు కొల్లు ప్రసాదు, లంజపల్లి వీరబాబు, చాపల సత్యం, బండారు మంగయ్య, నాగేల్లి రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ సొందు బి తదితరులు పాల్గొన్నారు...



## కరాటేలో ప్రతిభ చాటిన సిరిపురం పాఠశాల బాలికలు

నడిగూడెం, మార్చి1, ప్రజా జ్యోతి: కరాటే పోటీల్లో సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు ప్రతిభ చాటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలమర్తి శౌరి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడలోని మిల్లర్స్ అసోసియేషన్ భవన్ నందు ఉమ్మడి జిల్లా పాఠశాలల స్థాయిలో బాలికలకు నిర్వహించిన కరాటే పోటీలలో మండలంలోని సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బాలికలు ఐదుగురు ప్రతిభ చాటారు. ప్రతిభ చాటిన బాలికలకు ప్రముఖ సినీ హీరో కరాటే కింగ్ డాక్టర్ సుమన్ తల్వార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, కరాటే బెల్టులు అందుకున్నారు.ప్రతిభ చాటిన బాలికలను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.ఈ కార్యక్రమంలో సుమన్ షాటోకాన్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు మీర్జా షాకీర్ అలీబేగ్,కరాటే మాస్టర్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



## ఆస్తి పన్ను వడ్డీ లో 90 శాతం మాఫీని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా తెలియజేయలి

**జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన**

నల్లగొండ మార్చి 01(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీ లలో 2023 వరకు చెల్లించాల్సిన ఆస్తి పన్ను వడ్డీ లో 90 శాతం మాఫీ ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా తెలియజేయలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన తెలిపారు. శుక్రవారం అమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్లతో వివిధ అంశాలపై సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీ లలో ఆస్తి పన్ను వడ్డీ పై 90% మాఫీ ప్రకటించిన విషయాన్ని ఆటో ప్రచారం ద్వారా విస్తృతంగా తెలియజేయాలని, మార్చి 31 లోగా ఆస్తి పన్ను చెల్లించిన వారికి ఈ మాఫీ వర్తిస్తుందన్న విషయాన్ని అన్ని అవార్డులలో అందరికీ తెలియజేసి ప్రజలందరూ సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. మున్సిపాలిటీలలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని, కొత్త బోర్లు వేయవద్దని, నీటిని నిల్వ ఉంచే సామర్థ్యాన్ని పెంచుకోవాలని తెలిపారు. ప్రజాపాలనకు సంబంధించి వార్డులలో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో నల్గొండ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, చిట్యాల మున్సిపల్ కమిషనర్ పి.వీరేందర్, దేవరకొండ మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి, నకిరేకల్ మున్సిపల్ కమిషనర్ బాలయ్య, హాలియా మున్సిపల్ కమిషనర్ మునావర్ అలీ, నందికొండ మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్, చండూరు మున్సిపల్ కమిషనర్ కరణ్, మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ యూసఫ్, జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







## గ్రామాల అభివృద్ధియే ప్రభుత్వ లక్ష్యం

నాగారం మార్చి 01ప్రజా జ్యోతి: గ్రామాల అభివృద్ధియే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య యాదవ్ అన్నారు శుక్రవారం నాగారం మండల పరిధిలోని పసునూరు గ్రామంలో సిసి రోడ్ల శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామేల్ సొంత నిధుల నుండి విడుదలైన 30 లక్షల రూపాయలతో గ్రామంలో సిసి రోడ్లు నిర్మించడం జరుగుతుందని పేర్కొన్నారు గ్రామాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ గ్రామ అభివృద్ధికై రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములై అభివృద్ధి చేసుకోవాలని సూచించారు మండలంలోని గ్రామాల అభివృద్ధి కోసం తన వంతు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు పంది శ్రీనివాస్ ఎంపిటిసి ఏగురి మంజుల మండల ప్రధాన కార్యదర్శి మామిడి సోమయ్య గ్రామ పార్టీ అధ్యక్షులు చిత్తలూరి వెంకటయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కమటం శ్రీనివాస్ వగిలిశెట్టి రామరత్నం పొదిల వెంకన్న పొదిల నరేష్ మామిడి నాగయ్య మల్లెపాక రవీందర్ మాదిగ మల్లెపాక శ్రీనివాస్ దుర్గయ్య నరాల నాగయ్య మామిడి శ్రీనివాస్ గణేషు పత్తేపురం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

**సహస్ర వేదిక్ సేవా సమితి వ్యవస్థాపకుడు కల్లెట్ల అరుణ్ సాగర్**



సంస్థాన్ నారాయణపురం, మార్చి 01, (ప్రజాజ్యోతి) : విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని సహస్ర వేదిక్ సేవా సమితి వ్యవస్థాపకుడు కల్లెట్ల అరుణ్ సాగర్ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం సహస్ర వేదిక్ సేవా సమితి ఆధ్వర్యంలో 192 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను అందజేశారు. హయత్ నగర్ కు చెందిన ప్రముఖ బిల్డర్ గంజి నరసింహారావు సహకారంతో మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలు, కస్తూర్బా గాంధీ విద్యాలయం, ఆదర్శ పాఠశాలలకు చెందిన 192 మంది విద్యార్థులకు ఈ ప్యాడ్లను అందజేశారు. ఈ సందర్భంగా కల్లెట్ల అరుణ్ సాగర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతంగా చదువుకోవాలని దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గొల్లూరి శివానంద సాగర్, యజ్ఞ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వెంకటేష్ గౌడ్, యాట మహేందర్, పాఠశాలల ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.



# బిజెపి ప్రభుత్వ పాలనలో మహిళలకు రక్షణ కరువు

**విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి.**




ఆలేరు, మార్చి,02(ప్రజా జ్యోతి): గత పది సంవత్సరాల బిజెపి ప్రభుత్వ పాలనలో దేశంలోని మహిళలకు రక్షణ కరువైందని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ అన్నారు. దేశంలో మహిళలపై జరుగుతున్న హింసలను నిరసిస్తూ ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబ, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం ఆలేరు పట్టణంలోని ఏందిరా కాంగ్రెస్ భవనంలో నారి న్యాయ క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్ అనే అంశంపై ఆమె మాట్లాడుతూ బిజెపి పాలనలో మహిళలకు రక్షణ కరువైందని, రోజురోజుకు మహిళలపై అత్యాచారాలు, అరాచకాలు జరుగుతున్న పట్టించుకునే నాధుడు కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోనే బిజెపి పాలిత రాష్ట్రాలలో హింస మరీ ఎక్కువగా ఉందని పేరుకు మహిళలకు ప్రాధాన్య తీస్తున్నామని చెబుతున్న ఆచరణలో మాత్రం శూన్యమని, అస్సాంలో ఇద్దరు చిన్నారులు అయినా మైనర్ బాలికలపై బిజెపి ఎమ్మెల్యే అత్యాచారం చేయడం మహిళా కాంగ్రెస్ తరపున ఖండిస్తున్నామని అన్నారు. దళిత మహిళలపై సామూహిక అత్యాచారాలు, హత్యలు పరిపాటిగా మారిందని హత్యలు, హింస, క్రూరత్వాలు చేయడం వాళ్లకి చెల్లిందని అన్నారు. బాలికలపై అత్యాచారం సంఘటనలో సాక్షులు అనుమానాస్పదంగా మరణించడం, బిజెపి ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా గళం విప్పితే తీవ్ర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని, ఇండియన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బ్రిజ్ భూషణ్ సింగ్ క్రీడాకారులపై లైంగిక వేధింపుల ఆరోపణలు కళ్ళకు కట్టిన విధంగా వచ్చిన వాటిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వారి క్రూరత్వానికి పరాకాష్ట అని అన్నారు. దీనికి సంబంధించి కొన్ని సంఘటనలు వెలుగులోకి వచ్చిన ఇంకా లెక్కలేనన్ని వినని, చూడని సంఘటనలు, నిశ్శబ్ద బాధలు, లక్షలాది మంది రోదనలు ఎన్నో జరుగుతున్నాయని అన్నారు. బిజెపి ఎమ్మెల్యేలు, ఎంపీలు సాక్షి పటేల్, చిన్మయానందన్, కుల్దీప్ సింగ్ సింగల్, రమేష్ జర్కి హెూలీ, దుల్లార్ గౌడ్, పార్టీ కార్యకర్తలు అధికార మతంతో మహిళలను చిన్నచూపు చూస్తున్నారని, వారికి బుద్ధి చెప్పే విధంగా ప్రజలందరూ పోరాటాలకు సిద్ధం కావాలని, బిజెపి ప్రభుత్వ హాయంలో జరుగుతున్న మహిళల అత్యాచారాలను అంతం చేయడానికి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటాలకు ప్రజలు అండగా ఉండాలని, యాసిడ్ దాడులు, వరకట్నం వేధింపులు భవిష్యత్తులో జరగకుండా చూడాలని, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటాలకు ప్రజలు మద్దతుగా నిలవాలని, రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలోకి అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు భద్రత కల్పించే విధంగా చట్టాలు చేస్తామని, మహిళలు గౌరవంగా బ్రతికేందుకు వీలుగా అన్ని విధాలుగా తాము అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పావని, జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మ, కోశాధికారి మంగమ్మ, మండల పార్టీ అధ్యక్షురాలు స్వరూపారాణి, దీప, పాము అనిత, ఝాన్సీ, సృజన, శోభా, చంద్రకళ, వినోద, సబిత, విశాలాక్ష్మి జయ శ్రీ, అన్నెపు పద్మలత, ప్రసన్న తదితరులు ఉన్నారు.



## వీర్లపాలెంలో 'గృహజ్యోతి' జీరో బిల్లులఅందజేత పై ... ప్రజల హర్షం

దామరచర్ల,01, ( ప్రజా జ్యోతి ): కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం... 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడకం దారులకు జీరో బిల్లులు అందజేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం దామరచర్ల మండలంలోని వీర్లపాలెం గ్రామంలో విద్యుత్ సిబ్బంది తులసియా నాయక్, కృష్ణా నాయక్‌లు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గృహ విద్యుత్ వాడకం దారులకు జీరో బిల్లులు అందజేశారు. ఈ సంఘటన పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆంగోతు ఫర్యా నాయక్, కాంగ్రెస్ నాయకులు మలిగిరెడ్డి కోటిరెడ్డి, చక్రటీవీ ఎండి కొండ లక్ష్మణ్ గౌడ్, రమావత్ శ్రీను, ఆంగోత్ సైదా నాయక్, సేవా నాయక్ తదితరులు ఉన్నారు.



## నేడు శ్రీ ఆభయాంజనేయ స్వామి దేవాలయం మొదటి స్లాబ్ నిర్మాణం

**పుర చైర్మన్,ఆలయ కమిటీ అధ్యక్షులు తిరునగరు భార్గవ్**

మిర్యాలగూడ, మార్చి01, (ప్రజాజ్యోతి): మిర్యాలగూడ పట్టణంలో నల్గొండ బైపాస్ రోడ్ హనుమాన్ సర్కిల్ వద్ద ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణ పనులలో భాగంగా 2 వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు మొదటి స్లాబ్ నిర్మాణం చేపడుతున్నట్లు మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్, ఆలయ కమిటీ అధ్యక్షుడు తిరునగరు భార్గవ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే పూజా కార్యక్రమాలకు పట్టణ ప్రజలు, పుర ప్రముఖులు అందరూ హాజరుకావాలని, స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని భార్గవ్ దంపతులు కోరారు.

## నేడు హజ్ యాత్రీకులకు శిక్షణ తరగతులు

**హజ్ సొసైటీ డివిజన్ కార్యదర్శి అర్షద్ ఖాన్**

మిర్యాలగూడ,మార్చి 01, ( ప్రజా జ్యోతి ):ముస్లీం ల పవిత్ర స్థలం అయిన మక్కా 'హజ్' యాత్రకు వెళ్లే ముస్లిం సోదరులకు ఈనెల 2వ తేదీ,(శనివారం) ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మిర్యాలగూడ పట్టణంలోని అరాఫత్ మస్జిద్ (చిన్న మసీదు)లో తొలి విడత శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ డివిజన్ హజ్ సొసైటీ కార్యదర్శి ఎండి.అర్షద్ ఖాన్, సభ్యులు ఇస్మాయిల్, వాజిద్, అలీంలు శుక్రవారం తెలిపారు. శిక్షణ తరగతులకు ప్రధాన వక్తగా జగిత్యాల జిల్లా కోరట్ల కు చెందిన ప్రముఖ మౌలానా మజాహర్ ఖాస్మి, హాజరవుతున్నట్లు వారు తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా వున్న హజ్ యాత్రికులు విధిగా హాజరుకావాలని వారు కోరారు. మౌలానా మజాహర్ అమూల్యమైన సందేశాన్ని సలహాలను తెలియజేస్తారని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఒకేసారి మూడు ఉద్యోగాలకు ఎంపికైన మిర్యాలగూడ వాసి రజియా సుల్తానా



మిర్యాలగూడ, మార్చి 01, ( ప్రజా జ్యోతి ): చదువులో అత్యంత ప్రతిభ చూపి... పాఠశాల కళాశాలలోనే కాకుండా... ఉద్యోగ ప్రవేశాలలో కూడా ప్రతిభ చూపి ఒకేసారి మూడు ఉద్యోగాలకి ఎంపికయింది.. మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు నివాసి అయిన ఆర్ అండ్ బి రిటైర్డ్ ఎంప్లాయ్ అయిన జాన్ పాషా కుమార్తె రజియా సుల్తానా చిన్నతనం నుండే చదువులో అత్యంత ప్రతిభ కనబరుస్తూ వచ్చింది. కేజీబీవీ కాంట్రాక్ట్ ఎంప్లాయ్ గా పనిచేస్తూనే రజియా సుల్తానా పోటీ పరీక్షలు రాసింది కాగా ఇటీవల ప్రకటించిన టిజిటి, పిజిటి,జూనియర్ లెక్చరర్ గా సోషల్ విభాగంలో ఎంపికైంది. ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక కావటం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## గ్రామీణ యువత క్రీడారంగాల్లో రాణించాలి

నాంపల్లి,మార్చి,01(ప్రజా జ్యోతి):గ్రామీణ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడారంగంలోకి ప్రవేశించి మంచి ఆట తీరును ప్రదర్శించి భవిష్యత్తులో గొప్ప స్థాయికి వెళ్ళాలని బీఆర్ఎస్ నాంపల్లి మండల అధ్యక్షుడు గుమ్మడపు నరసింహారావు యువ క్రీడాకారులకు పిలుపునిచ్చారు. శుక్రవారం నాంపల్లి మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరనాలో యువ క్రీడాకారులకు వాలీబాల్, క్రికెట్ క్రీడ సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉద్దేశించి మాట్లాడారు. యువత క్రీడా రంగాల్లో ఎదగాలనీ ,ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. కె.జె.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సహకారంతో ప్రతి గ్రామంలో యువత క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ బెల్లి సత్తయ్య ,నేరళ్ల సైదులు, ఎద్దుల పృథ్వీరాజ్, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లిలో ఆదివారం ప్రదర్శించే ప్రవీణ్ ఐపిఎస్ సినిమాను ఉచితంగా వీక్షించండి

**బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు సామ్రాట్ కిరణ్**



నాంపల్లి,మార్చి,01(ప్రజాజ్యోతి):మండల కేంద్రములోని ప్రవీణ్ ఐపిఎస్ సినిమాను ప్రతి ఒక్కరూ వీక్షించాలని బహుజన్ సమాజ్ పార్టీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు సామ్రాట్ కిరణ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు సామ్రాట్ కిరణ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ విద్యాభ్యాసం నుంచి ఐపీఎస్ అడిషనల్ డీజీపీ స్థాయి వరకు ఈ రకంగా ఉన్నత స్థాయిలో చదువుకున్నాడు దాని ఆధారంగా ప్రవీణ్ ఐపీఎస్ అని సినిమాను చిత్రీకరించడం జరిగింది. నిరుపేద కుటుంబం నుంచి వచ్చి ఉన్నత విద్యను చదివి ఐపీఎస్ స్థాయిలో ఉద్యోగం చేయడం గర్వకారణమని అన్నారు.తన జీవితంలో బాల్యం నుంచి ఉద్యోగం, ప్రస్తుత రాజకీయ జీవితం ఆధారంగా తీసినటువంటి ప్రవీణ్ ఐపిఎస్ సినిమా అని అన్నారు. ఆదివారం నాంపల్లి మండల కేంద్రంలో విజయలక్ష్మి థియేటర్లో ప్రవీణ్ ఐపీఎస్ అనే సినిమాను ఉచితంగా ప్రదర్శించడం జరుగుతుంది. కావున ప్రజలందరూ ఉచిత సినిమాను చూడవలసిందిగా కోరుతూ నాంపల్లి మండల ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శులు పల్లేటి వినోద్, ఋషిపాక మాణిక్యం, చండూరు మండల అధ్యక్షులు నల్లగంటి మల్లేష్, బివిఎఫ్ కన్వీనర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దరఖాస్తులు సరిచేసుకునేందుకు

# సేవా కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు, ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటుపై వీడియో కాన్ఫరెన్స్ పరీక్షల సందర్భంగా ఏలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి**






నల్లగొండ మార్చి 01(ప్రజాజ్యోతి): ప్రభుత్వం ప్రకటించిన మరో రెండు గ్యారెంటీలకు సంబంధించి ప్రజా పాలన దరఖాస్తులలో వివరాలను సరి చేసేందుకు అన్ని ఎంపీడీవో కార్యాలయాలు, మునిసిపల్ వార్డులలో " సేవా కేంద్రాలను" ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి అన్నారు. శుక్రవారం ఆమె హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు, ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజా పాలన సందర్భంగా లబ్ధిదారుల నుండి స్వీకరించిన దరఖాస్తులలో ఏదైనా కారణం చేత వివరాలు ఇవ్వని, ప్రత్యేకించి గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాల కు సంబంధించి ఎల్పిజి గ్యాస్ కనెక్షన్ నంబరు, విద్యుత్ వినియోగదారు నంబరు ఇవ్వనట్లయితే ఇప్పుడు ఏర్పాటు చేసే సేవ కేంద్రాల ద్వారా సమాచారాన్ని సరిచేయాలని తెలిపారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేయని వారు ఇప్పుడు ఇవ్వవచ్చని చెప్పారు. ఇందుకుగాను అన్ని ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ వార్డులలో సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని, సదరు సేవా కేంద్రాలలో ఒక డిటిపి ఆపరేటర్, ఇంటర్నెట్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసి దరఖాస్తులలో తప్పులను సరిచేయాలని సూచించారు. రానున్న మూడు రోజుల్లో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆమె తెలిపారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలకు సంబంధించి ఏలాంటి లీకేజీ, మాల్ ప్రాక్టీస్ లేకుండా చూసుకోవాలని అన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితులలో మొబైల్ ఫోన్ ను అనుమతించవద్దని, మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రానికి బయట ఉంచాలని ఒకవేళ ఎక్కడైనా పరీక్ష కేంద్రాల్లో పొరపాట్లు జరిగినట్లయితే సంబంధిత పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటిండెంట్ బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. పరీక్షల సందర్భంగా ఏలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా పరీక్షలకు సంబంధించి వచ్చే అపోహలు, అవాస్తవల పై తక్షణమే స్పందించేందుకు జిల్లా స్థాయిలో క్విక్ రెస్పాన్స్ టీమ్ లను ఏర్పాటు చేయాలని, జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎస్పీలు వీటి పై స్పందించి సరైన సమాచారం అందించాలని, ఇందుకుగాను సరైన నియంత్రణ చర్యలను చేపట్టాలని అన్నారు. పరీక్షలపై జిల్లా కలెక్టర్లు ప్రతిరోజు సమీక్షించాలని చెప్పారు. రాష్ట్ర డి జి పి రవి గుప్తా మాట్లాడుతూ అన్ని పరీక్ష కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, మొబైల్ ఫోన్ల విషయంలో పోలీసు అధికారులు ఖచ్చితంగా వ్యవహరించాలని, ఎట్టి పరిస్థితుల్లో మొబైల్ ఫోన్ లను సెంటర్లలోకి అనుమతించవద్దని, అదేవిధంగా సమస్యాత్మక పరీక్ష కేంద్రాల విషయంలో మరింత ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వెంకటేశం మాట్లాడారు.... కాగా ఈ వీడియో కాన్ఫెరెన్స్ కు జిల్లా నుండి జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన, జిల్లా ఎస్పీ చందన దీప్తి, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిపిఓ మురళి, డీఈఓ బిక్షపతి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దస్రు నాయక్, ఇతర అధికారులు, తదితరులు హాజరయ్యారు.

## వేములపల్లిఎస్ ఐ,సిబ్బందిని సన్మానించిన యాదవ సంఘం సభ్యులు

మిర్యాలగూడ, మార్చి 01, (ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని వేములపల్లి గంగమ్మ గుడి వద్ద శుక్రవారం గంగమ్మ జాతర ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి జాతర ప్రశాంతంగా జరగటానికి సహకరించిన వేములపల్లి ఎస్సై విజయ్ కుమార్,ఏఎస్ఐ నరసింహారావు,పోలీస్ సిబ్బందిని యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.సుమారు రెండు రోజులు కష్టపడి ప్రయాణికులకు,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించిన పోలీస్ సేవలు అభినందనీయమని యాదవ సంఘం నాయకులు పోలీసులను అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా యాదవ సంఘం నాయకులు జవ్వాజి సత్యనారాయణ మాట్లాడుతూ యాదవుల ఆరాధ్య దైవం గంగమ్మ జాతర ప్రశాంత వాతావరణం లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలుజరుగకుండా కుండా ట్రాఫిక్ సమస్యలను క్రమబద్ధీకరించినటువంటి పోలీస్



సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్ద గొల్ల రేఖ కృష్ణమూర్తియాదవ్,చిర్ర వీరస్వామి యాదవ్, గుండెబోయిన నరసింహ యాదవ్,జడ సతీష్ యాదవ్, రేఖ సురేష్ యాదవ్,గుండెబోయిన శివ యాదవ్,రేఖ వెంకన్న యాదవ్, జడ పరమేష్ యాదవ్,రేక లింగమ్మ యాదవ్, మిర్యాలగూడ డివిజన్ యాదవ్ సంగం ప్రధాన కార్యదర్శి చేగొండి మురళీ యాదవ్,కార్యవర్గ సభ్యుడు కొర్రపిడత సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన సదస్సు

అనంతగిరి మార్చి 1(ప్రజా జ్యోతి): ఎన్నికల నిర్వహణపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని తహసిల్దార్ రవికుమార్,ఎంఈఓ సలీం షరీఫ్ అన్నారు.మండలంలోని త్రిపురవరం జడ్.పి.హెచ్ పాఠశాలలో శుక్రవారం శాసనసభ, పార్లమెంట్‌కు ఎన్నికల మాదిరిగా విద్యార్థులకు పోలింగ్ నిర్వహించారు.సాధారణ ఎన్నికల మాదిరిగా పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేసి ఓట్లు వేసేందుకు అవగాహన కల్పించారు. ప్రిసైడింగ్ అధికారి,పోలింగ్ అధికారి,పోలింగ్ క్లర్క్,రక్షణ కోసం పోలీస్ సిబ్బంది తదితర ఏర్పాట్లతో విద్యార్థులు బాధ్యతగా ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రవికుమార్,ఎంఈఓ సలీం షరీఫ్ మాట్లాడుతూ రాజకీయాల తలరాతలు మార్చే హక్కు ఓటుకు మాత్రమే సాధ్యమని అన్నారు. ఓటును ప్రతి ఒక్కరు విధిగా వినియోగించుకొని ప్రజాస్వామ్య ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలన్నారు.ప్రజాస్వామ్యానికి ఓటే పునాదిని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి ఓటు హక్కు వినియోగించుకునే స్వేచ్ఛ ఉందన్నారు. విద్యార్థి దశలోనే ఎన్నికల విధానాన్ని నిర్వహించడం వల్ల ఓటు హక్కును పూర్తిస్థాయిలో వినియోగించు కునేందుకు అవగాహన కలుగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో వివిధ పాత్రలు పోషించిన విద్యార్థులకు,ఈ కార్యక్రమ రూపకర్త రామినేని వెంకటేశ్వరరావుకు ప్రత్యేకంగా అభినందనలు తెలి పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హెచ్ఎం పోనుగోటి కోటయ్య, ఎమ్ ఎస్ ఆర్ మూర్తి,నిరంజన్ రెడ్డి,ఆశా జ్యోతి,నాగేశ్వరరావు,గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



## పుస్తకాలతో కుస్తీ పట్టి... నాలుగు ఉద్యోగాలు చేత పట్టి

**ఉద్యోగం సాధించాలనే సంకల్పం ముందు ఓడిన పేదరికం**

**కోచింగ్ లేకుండానే... నాలుగు ఉద్యోగాలు సాధించిన యువతి**


నడిగూడెం, మార్చి1, ప్రజా జ్యోతి: చదువుకోవాలనే పట్టుదల, ఉద్యోగం సాదించాలనే తపన ముందు పేదరికం చిన్నబోయింది. కష్ట పడి ఒక్కటి కాదు, రెండు కాదు ఏకంగా నాలుగు ఉద్యోగాలు సాధించింది ఓ యువతి మండల కేంద్రం లోని రామాపురం గ్రామానికి చెందిన మందుల ఈదయ్య, సుశీల దంపతుల చిన్న కుమార్తె మంగమ్మ స్టోరీ ఇది తల్లిదండ్రులు కలను సాకారం చేయాలనే సంకల్పం దాని కోసం మూడేళ్లు నిర్వీరామంగా కష్ట పడి గత సంవత్సరం నిర్వహించిన కేజివిబి పరీక్షలో పీజీటీ ఉద్యోగం సాధించడం తో పాటు, గురుకుల ఉపాధ్యాయుల నియామక ఫలితాలలో పీజీటీ, టీజీటీ, జూనియర్ లెక్చర్ ఉద్యోగాలు సాధించి గ్రామ ప్రజల చేత ఔరా అనిపించుకుంటుంది. ఈ సందర్భంగా ఆమె పత్రిక ప్రకటన లో ఆమె మాట్లాడుతూ... ఉద్యోగం సాదించాలనే ఏకైక లక్ష్యం తో ఎలాంటి కోచింగ్ కు వెళ్లకుండా హైదరాబాద్ లో రూమ్ లోనే పుస్తకాలతో కుస్తీ పట్టడం తో ఈ ఉద్యోగాలు సాదించానని, సాధించాలనే లక్ష్యం ఉంటే ఎలాంటి విజయానినైనా సాధించవచ్చని అన్నారు.10 సంవత్సరాల క్రితమే నా తండ్రి మరణించిన మా అమ్మ, అక్క ల సహకారం, అన్నయ్య, ప్రెండ్స్, బంధువుల సూచనలే నా విజయానికి కారణాలు అన్నారు. జనరల్ జేఎల్ రిజల్ట్ కోసం ఎదురుచూస్తున్నని తెలిపారు..



## జాతి ఉద్యమ యుద్ధంలో "అమరుల త్యాగం చిరస్మరణీయం"

**ఘనంగా మాదిగ అమరవీరుల దినోత్సవం**

భూదాన్ పోచంపల్లి, మార్చ్ 01 (ప్రజాజ్యోతి): తమ జాతి ఐక్యత ఉద్యమ యుద్ధంలో అసువులు బాసిన అమరుల త్యాగం చిరస్మరణీయం అని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ పాముకుంట బసవయ్య ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ మాదిగ పాల్గొని మాట్లాడుతూ అమరుల ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పోరాటాలు చేయాలని జాతి అభివృద్ధి చెందేవరకు రాజకీయలకు అతీతంగా పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పోతగల దానయ్య కుక్క స్వామి కొమ్ము లక్ష్మణ్ ఎడ్ల లింగస్వామి పెద్దల అశోక్ పెద్దల నాగరాజు సిరిపంగ మహేష్ కాసుల నరసింహ గౌడ్ వెంకటేష్ ఏర్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.





## ఆర్థిక సాయం అందజేత

యాదాద్రి(వలిగొండ)మార్చి 01(ప్రజాజ్యోతి న్యూస్): మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన కదిరేణి బాలయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబానికి పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సమకూర్చిన 5 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని శుక్రవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏజెఆర్ ఫౌడేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఏ ఈ కి వినతి పత్రం అందజేత

నార్కట్ పల్లి మార్చి1( ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం అక్కెనపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 941/1 లో గల నూతన కాలనీకి విద్యుత్ సౌకర్యం కల్పించాలని నార్కట్పల్లి విద్యుత్ శాఖ అధికారి చంద్రశేఖర రావు ఏఈకి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము యాదయ్య శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఇండ్ల నిర్మించుకున్న వారు



విద్యుత్ సౌకర్యం లేక ఇండ్ల నిర్మాణం జరపలేదని తక్షణమే విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కడారి శ్రీనివాస్, కొమ్ము వంశీ చందర్, గుడిసె దశరథ, కొమ్ము వెంకన్న పాల్గొన్నారు.

## స్పెషల్ డ్రైవ్‌లో ఎంప్లాయ్‌మెంట్ కార్డుల జారీ

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్**

సూర్యాపేట కలెక్టరేట్,మార్చి 01 (ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లాలోని హుజూర్నగర్,కోదాడ నియోజక వర్గాల నిరుద్యోగ యువతి యువకులకు ప్రతినెల మొదటి వారం బుధ,గురు,శుక్ర, వారాలలో హుజూర్నగర్ ఆర్డిఓ ఆఫీస్ యందు స్పెషల్ డ్రైవ్ నిర్వహించబడునని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ ఒక ప్రకటనలో తెలిపారు.అర్హులైన వారికి స్పెషల్ డ్రైవ్‌లో కొత్త ఎంప్లాయిమెంట్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఎంప్లాయిమెంట్ కార్డుల కొరకు కావాల్సిన విద్యా అర్హత ఒరిజినల్ సర్టిఫికట్స్, క్యాస్ట్ సర్టిఫికెట్,ఆధార్ కార్డ్,ఫోటో తీసుకొని ఆర్డిఓ ఆఫీస్ యందు బుధవారం,గురువారం అలాగే శుక్రవారాల్లో హాజరు కాగలరని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ ఒక ప్రకటనలో తెలిపారు. వెబ్సైట్‌లో కూడా నమోదు చేసుకోవచ్చునని ఇతర వివరాల కొరకు 9030206741 నంబర్ కు సంప్రదించగలరని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.



# గబ్బిమేరమ్మ సేవలు మనవలేనివి

**మండల కార్యదర్శి. వేపూరి తిరుపతమ్మ సుధీర్..**



నడిగూడెం, మార్చి 1, ప్రజా జ్యోతి:: మండలం పరిధిలోని కేశవాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ పిసిసి మాజీ సభ్యురాలు రామచంద్రాపురం మాజీ ఎంపీటీసీ సభ్యురాలు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మహిళ జిల్లా సమైక్య జనరల్ సెక్రటరీ గా పనిచేసిన నాయకురాలు గొబ్బి మేరమ్మ సేవలు మరువలేనివి అని మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. శుక్రవారం కేశవాపురం గ్రామంలో జరిగిన గొబ్బి మేరమ్మ దశదిన కర్మలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మేరెమ్మ మృతి చాలా బాధాకరమని ఆమె కరుడుగట్టిన కాంగ్రెస్ వాదిగా పేరు తెచ్చుకున్నారని.పార్టీ బలోపేతానికి రాజీలేని పోరాటం చేసిన మహా నాయకురాలని అన్నారు.మునగాల నడిగూడెం మండలాల పొదుపు సంఘాలలో పేద మహిళల అభివృద్ధి కొరకు రాజులేని పోరాటం చేసి రెండవ సంఘ బంధం ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని పార్టీలో పట్టుదల క్రమశిక్షణ గల వ్యక్తిగా శత్రువుకు ఎదురొడ్డి నిలబడిన నాయకురాలని ఆమె సేవలను కొనియాడారు. వారి మరణం ఈనాటి తరానికి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో

మండల పార్టీ ఉపాధ్యక్షులు దున్న శ్రీను గ్రామ శాఖ అధ్యక్షులు కటికల పుల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ ఉపేందర్, అర్జున్ రావు, ప్రవీణ్ రావు సుబ్బారావు, అంజి, వీరయ్య, విజయ రామారావు, శ్రీను, అంబేద్కర్, బృందావనపురం గోపాలపురం గ్రామ శాఖ అధ్యక్షులు గోవర్ధన్ సోమయ్య చంద్రయ్య బిక్షం కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.


## "పెద్దిం" చెరువు పై సమగ్ర దర్యాప్తు చేయాలని ఎమ్మెల్యేకు జర్నలిస్టుల వినతి

**నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మందుల సామేలు హామీ.**

**జర్నలిస్టుల భద్రతకు భరోసా**

**నీటి వనరులను దుర్వినియోగం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరిక.**

నాగారం మార్చి 01 ప్రజా జ్యోతి: వర్ధమానుకోట గ్రామంలోని "పెద్దిన్ చెరువు " వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి , బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తుంగతుర్తి శాసనసభ్యుడు మందుల. సామేలు జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. నాగారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో విలేకరులు శుక్రవారం ఫణిగిరి గ్రామంలో ఎమ్మెల్యే సామేలును కలిసి వినతిపత్రం సమర్పించారు. వర్తమానుకోట లోని అతిపెద్ద చెరువు నుంచి చేపల కాంట్రాక్టర్ అక్రమంగా నీటిని విడుదల చేస్తున్నాడని, దీనికి సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు సహకరిస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. కాంట్రాక్టర్ తో కుమ్మక్కైన ఒకరిద్దరు వ్యక్తులు డీ .ఈ పిచ్చయ్యను తప్పుదోవ పట్టిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని వారు ఎమ్మెల్యేకు వివరించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భూగర్భ జలాలు అడుగంటుతున్న నేపథ్యంలో మూసీ వాగులోకి ఎస్సారెస్పీ జలాల విడుదల ద్వారా ఎమ్మెల్యే వ్యవసాయ రంగానికి ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. సహజ వనరుల పరిరక్షణే ఎజెండాగా గెలిచిన తమరి లక్ష్యాలను కొందరు స్వార్థపరులు నిర్వీర్యం చేస్తున్నారని ఎమ్మెల్యేకు వివరించారు. ఉద్యమ నేత సామేలు స్ఫూర్తి మేరకే నియోజకవర్గంలోని అన్యాయాలను ప్రశ్నిస్తున్న తమపై బెదిరింపులు, దాడులకు పాల్పడుతున్నారని విలేకరులు ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. కాంట్రాక్టర్ చేతిలో కీలుబొమ్మగా మారి మీడియాను ప్రతిష్టపాలు చేస్తున్న వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇరిగేషన్ శాఖ డీ.ఈ పిచ్చయ్యను విధుల నుంచి తప్పించి , ఉన్నతాధికారుల ద్వారా "చెరువు" పై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కొందరు ప్రైవేటు వ్యక్తులు విలేకర్ల ను బెదిరించడం, ఇరిగేషన్ డీ.ఈ మీడియాకు దురుద్దేశాలు ఆపాదించడం వల్లే నిష్పాక్షిక దర్యాప్తు కోరుతున్నామని ఎమ్మెల్యేకు వారు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందించి తక్షణమే సంబంధిత శాఖ అధికారులతో చర్చించి , చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గం లో సహజ వనరుల పరిరక్షణ లో రాజీ ఉండబోదని ఆయన స్పష్టం చేసినట్లు వారు పేర్కొన్నారు. అలాగే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, భద్రతకు ఎమ్మెల్యే సామేలు హామీ ఇచ్చినట్టు విలేకరులు ప్రకటించారు. వినతి పత్రం అందజేసిన వారిలో జర్నలిస్టులు లక్ష్మణ్ నరేష్ వెంకన్న అంజి మహేందర్ జోసఫ్ జానీ ఆంజనేయులు తదితరులు ఉన్నారు.



## "గృహజ్యోతి" లబ్దిధారులకు "జీరో" బిల్లులను అందజేసిన అధికారులు,కాంగ్రెస్ నేతలు




మిర్యాలగూడ, మార్చి01, (ప్రజాజ్యోతి): మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని వినోబా నగర్ లో గృహజ్యోతి పథకంలో భాగంగా లబ్ధిదారులకు జీరో కరెంటు బిల్లులను అందజేశారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు పథకాలలో భాగంగా నేటికి నాలుగు పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రం లో అన్ని ఎంపీ సీట్లను కైవసం చేసుకొని కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందని అన్నారు.

మున్సిపల్ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ గత పాలకులు అధిక ధరలతో నిరుపేద మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచారని, సామాన్యుడి బ్రతికే భారంగా మారిందని అలాంటి తరుణంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలను అమలు చేశారని, ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీ స్కీమ్ లలో నాలుగింటిని ఇప్పటికే అమలు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఏడీఇ లు కోడి రెక్క రవికుమార్, రవీందర్ రెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్లు మారం శ్రీనివాస్, సమాచారి,వార్డ్ ఇంచార్జ్ కోడిరెక్క ఇంద్ర కుమార్ కోడిరెక్క శౌరి, రెడ్యం నాగిరెడ్డి తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో కనిపించని ప్రత్యేక అధికారులు

అనంతగిరి మార్చి 1(ప్రజా జ్యోతి): గ్రామాల అభివృద్ధి సాధిస్తే రాష్ట్రం అభివృద్ధి సాధించినట్లే భావించిన ప్రభుత్వం మూడు పువ్వులు ఆరు కాయలు అన్నట్లుగా గ్రామాలు దర్శనమిస్తున్నాయి. గ్రామపంచాయతీలలో గ్రామాల బాధ్యతలను పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక అధికారులను సమన్వయం చేస్తూ అభివృద్ధి కుంటూ పడకుండా చెయ్యాలనే ప్రభుత్వం లక్ష్యం కలగానే మిగలనున్నదన్నారు. గ్రామాల అభివృద్ధి పనులను ప్రత్యేక అధికారులకు అప్పగించిన ఫలితం లేకుండా పోయిందని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామాలలో సర్పంచులు పదవీకాలం ముగిసిన నాటినుండి గ్రామ అభివృద్ధి పనులు పూర్తిగా అస్తవ్యస్తంగా ఉన్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గ్రామాలలో గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారుల దర్శనమిచ్చే జాడ లేకుండా పోయిందని అంటున్నారు. పంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా నియమించి నిత్యం గ్రామాలను పర్యవేక్షించాలని ఫిబ్రవరి 2 నుంచి అన్ని మండల కేంద్రాలలో నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొన్నారు. గ్రామాల పర్యవేక్షణలో ప్రత్యేక అధికారులు బాధ్యతారాహిత్యం లోపించడంతో గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు, విద్యుత్ దీపాలు ఇతరత్రా పనులు సరిగ్గా చేపట్టడం లేదని గ్రామస్తులు అంటున్నారు. గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు ఐదు నెలలుగా వేతనాలు అందకపోవడంతో ఎవరికి విన్నవించుకోవాలో తెలియని పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. సర్పంచుల పాలనలో వేతనాలు ఆలస్యమైనప్పుడు కార్మికులకు సొంత నిధులు వెచ్చించి వారితో పంచాయితీ పనులు చేయించుకునే వారని కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోవడంతో కార్మికులు విధిగా విధులకు హాజరు కావడం లేదని వాపోతున్నారు. గ్రామపంచాయతీలో విధి నిర్వహణ సక్రమంగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



# దేవాదాయ శాఖ రూటే సపరేటు...

**ప్రభుత్వ ధూప దీప నైవేద్యాలకు నోచుకోని దేవాలయాలు**

**దేవాలయాల నుంచి ప్రభుత్వానికి ఆదాయం వస్తేనే పట్టింపు... లేదంటే ప్రజలపైనే భారం...**

**వందల సంవత్సరాల చరిత్ర ఉన్నా పట్టించుకోని దేవాదాయ శాఖ**

**దేవాదాయ శాఖ లెక్కల్లో దేవాలయాలు ఉన్న... కమిటీలు వేయని వైనం**

**మైనార్టీ శాఖను చూసి అయినా దేవాదాయ శాఖ తీరు మారాలని డిమాండ్...**





సంస్థాన్ నారాయణపురం, మార్చి 01, (ప్రజాజ్యోతి) : తెలంగాణలో ప్రభుత్వ దేవాదాయ శాఖ తీరే అస్పష్టంగా కనిపిస్తున్నది. వందల సంవత్సరాల చరిత్ర ఉన్న దేవాలయాలను సైతం ఆ శాఖ పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దేవాదాయ శాఖ లో గ్రామాలలోని దేవాలయాలు ఉన్నట్టుగా గుర్తింపు వున్నా వాటికి ప్రభుత్వం నుంచి ధూప దీప నైవేద్యాలను అందించని వైనం నెలకొన్నది. దేవాలయం నుంచి ప్రభుత్వానికి ఆదాయం అయినా రావాలి, లేదంటే దేవాలయానికి భూమి ఉండి కౌలు ఆదాయమైన రావాలి అనే నిబంధన ఉండడమే దీనికి కారణంగా కనిపిస్తుంది. చాలా గ్రామాలలో గత పాలకులై న రాజులు, రాజకీయ నాయకులు, దాతలు, స్వచ్ఛంద సంస్థలు, కుల సంఘాలు, ప్రజలు నిర్మించుకున్న దేవాలయాలు అనేకం ఉన్నాయి. వాటి ఆలనా పాలన, ధూప దీప నైవేద్యాల సమర్పణ వంటి కార్యక్రమాలను దేవాదాయ శాఖ నిర్వహించాల్సి ఉంటుంది. కానీ దేవాలయానికి స్వతహాగా ఆదాయం వచ్చే మార్గాలు ఉండి, ప్రభుత్వానికి డబ్బులు చెల్లిస్తేనే వాటిని ఆ శాఖ పట్టించుకున్నట్లు స్పష్టంగా కనిపిస్తున్నది. సంస్థాన్ నారాయణపురం మండలంలో ప్రతి గ్రామంలోనూ శివాలయం, రామాలయం, మార్కండేయ స్వామి, ఆంజనేయస్వామి, అయ్యప్ప స్వామి, చెన్నకేశ్వర స్వామి వంటి దేవాలయాలు అనేకం ఉన్నాయి. ప్రతి సంవత్సరం కల్యాణోత్సవాలు, జాతరలు, శివరాత్రి ఉత్సవాలు, బ్రహ్మోత్సవాలను స్వయంగా ప్రజలే ఏకమై సొంత కమిటీలను ఏర్పాటు చేసుకొని జరుపుకుంటున్నారు. ఈ వేడుకలకు లక్షల్లో రూపాయలను చందాలుగా వసూలు చేసి ఉత్సవాలు చేస్తూ వస్తున్నారు. రాచకొండలో ప్రతి సంవత్సరం శివరాత్రి సందర్భంగా స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి ఉత్సవాలు, జాతరలు నిర్వహిస్తారు. అదే సమయంలో హజరత్ గాలిబ్ షాహిద్ దర్గా ఉత్సవాలు కూడా నిర్వాహకులు ఘనంగా చేపడతారు. ఇలా మండల కేంద్రంతో పాటు, సర్వేల్, గుజ్జా, పుట్టపాక, వావిళ్ళపల్లి, జనగాం, గుడిమల్కాపురం, మహమ్మదాబాద్ గ్రామాలలో ఘనంగా నిర్వహిస్తున్నారు. కానీ దేవాదాయ శాఖ మాత్రం కేవలం రాచకొండ శివాలయం, పుట్టపాక ,వాయిల్లపల్లి రామాలయాలకు మాత్రమే ధూప దీప నైవేద్యాలకు నెలనెలా డబ్బులను పూజారులకు అందిస్తూ వస్తున్నది. సర్వేల్ గ్రామంలోని రామలింగేశ్వర స్వామి, శివాలయం, రాచకొండ లోని రామాలయాలకు స్వయంగా కొంత వ్యవసాయ భూములు ఉండడం వలన వాటికి ధూప దీప నైవేద్యాలను ఇవ్వడం లేదని భక్తులు వివరిస్తున్నారు. గ్రామాలలోని పదుల సంఖ్యలో ఉన్న దేవాలయాలను ఆ శాఖ గుర్తించినా ధూప దీప నైవేద్యాలను మాత్రం పట్టించుకోవడంలేదని ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి. కనీసం దేవాలయాలకు కమిటీలు వేయాలన్న నూతనంగా ఆ శాఖలో రిజిస్ట్రేషన్ చేసుకొని, వారికి ఆదాయాలను సమర్పించాల్సి ఉండటం వంటి నిబంధనల పట్ల భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదే ప్రభుత్వ మైనారిటీ శాఖ మాత్రం మసీదులకు, చర్చిలకు ఆదాయాలతో సంబంధం లేకుండా ప్రతినెల నిర్వహణ ఖర్చుల నిమిత్తం డబ్బులను మంజూరు చేయడం చూసి అయినా దేవాదాయ శాఖ తీరు మార్చుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. దేవాదాయ శాఖ అధికారులు తమ తీరును నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వమైన పట్టించుకోని దేవాలయాలకు నూతన కమిటీలను వేసి ధూప దీప నైవేద్యాలను నెల నెల అందించాలని భక్తులు, ప్రజలు, రాజకీయ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.



## గురుకుల పిజిటి ,టీజీటీ ,జేఎల్ మూడు ఉద్యోగాలు ఆమెకే..

**నిరుద్యోగులకు స్ఫూర్తిగా ఎర్రగొల్ల విజయలక్ష్మి**

**మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఆదర్శంగా నిలిచిన గృహిణి**

**ప్రణాళిక బద్దంగా చదివితే విజయం మనదే.. విజయలక్ష్మి**



కోదాడ టౌన్ మార్చి 1 (ప్రజా జ్యోతి): ప్రభుత్వ ఉద్యోగాలు రావడం లేదని నిరాశ నిస్పృహలు చెందుతున్న నిరుద్యోగ యువతకు కోదాడ మండలం అడ్లూరు కాలనీకి చెందిన ఎర్రగొల్ల విజయలక్ష్మి స్ఫూర్తిగా నిలుస్తుంది. ఇటీవల విడుదలైన గురుకుల నియామకాల్లో ఏకంగా మూడు ఉద్యోగాలు సాధించి గ్రామానికి వన్నె తెచ్చింది. పిజిటి, టిజిటి, జేఎల్ మూడు ఉద్యోగాలు సాధించింది. ఈ సందర్భంగా విజయ లక్ష్మీ మాట్లాడుతూ. ఉద్యోగాల సాధనకు కుటుంబం బరువు బాధ్యతలు అడ్డం కాదని ఏకాగ్రతతో ప్రణాళిక బద్ధంగా చదివితే విజయం సులభం అవుతుందని అభిప్రాయం వ్యక్తం చేసింది. భర్త పాశం రామాంజి సహకారంతో ఉద్యోగాలకు పక్కా ప్రణాళికతో చదివానని తెలిపింది. ఈ సందర్భంగా విజయలక్ష్మిని బంధువులు మిత్రులు అభినందించారు.

## "గృహ జ్యోతి" పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ఎడిఇలు రవికుమార్, రవీందరరెడ్డి**

**జీరో బిల్లు రాని వారు ఆందోళన చెందకుండా అధికారులను సంప్రదించాలి...!**

మిర్యాలగూడ,మార్చి 01, (ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గృహ జ్యోతి పథకం ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ సబ్ డివిజన్ ఏ డి ఈ లు కోడి రెక్క రవికుమార్, రవీందర్ రెడ్డిలు కోరారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక విద్యుత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యుత్తు వినియోగదారులలో అర్హులైన వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించుకుని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు మార్చి ఒకటి నుండి జీరో బిల్లులు ఇవ్వడం జరుగుతున్నదని వారు అన్నారు.అన్ని అర్హతలు ఉండి గృహజ్యోతి రాని వినియోగదారులు ఆందోళన చెందకుండా, ప్రజాపాలన దరఖాస్తులో పొందుపరిచిన రేషన్ కార్డు, ఆధార్ కార్డు వివరాలు అన్ని మండలాల ఎంపీడీవో ఆఫీస్, మున్సిపాలిటీ ఆఫీసులో సరిచూసుకొని తరువాత మిర్యాలగూడ ఈఆర్ఓ డివిజన్ ఆఫీసు నందు వారి యొక్క



ఇంటి కరెంట్ బిల్లు, మండల పరిషత్ ఆఫీసు నుండి పొందిన కంప్యూటర్ రసీదు కరెంట్ ఆఫీసులో చూయించి గృహ జ్యోతి పథకం కింద నమోదు చేయించుకోవాలన్నారు. జీరో యూనిట్ బిల్లు రానివారు ఎలాంటి ఇబ్బందుల గురికాకుండా ఎంపీడీవో ఆఫీసు పోర్టల్ లో ఇంటి విద్యుత్ సర్వీస్ నెంబరు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు నెంబరు, మొబైల్ నెంబరు మరియొకసారి నమోదు చేయించుకుంటే ప్రతి వినియోగదారుడుకి జీరో బిల్ వస్తున్నదన్నారు.అర్హులైన వినియోగదారులు విద్యుత్ సంస్థకు సహకరించాలని విద్యుత్ అధికారులు కోరారు. సమావేశంలో ఎఈ లు వెంకటేశ్వర్లు, అమర్ సింగ్, వెంకటరెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ మారం శ్రీనివాస్,లైన్మెన్ సోమాచారి, మురళిమోహన్ పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో మోటార్ (మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్) గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన షేక్ జిలాని

కోదాడ టౌన్ మార్చ 1 (ప్రజాజ్యోతి): మర్యాదపూర్వకంగా కలిసిన కోదాడ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ నజీర్ 9వ వార్డు కౌన్సిలర్ మదర్ మరియు వారి బృందం పాల్గొని శాల్వాతో సన్మానుంచి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నజీర్ మాట్లాడుతూ కోదాడ లో %=ూా% పదవి బాధ్యతలుచేపట్టిన అధికారి జిలాని యొక్క సేవలు కోదాడ ప్రజలకు అందించాలని కోదాడ ప్రజల మన్ననలు పొంది ఎంతో ఉన్నత స్థాయికి ఎదగాలని తమ యొక్క విధులు కోదాడకు మెరుగుగా అందించాలని కోరుకుంటు శుభాకాంక్షలు తెలిపారు.



## కరాటే ఆత్మరక్షణకు దోహద పడుతుంది

**సినీ హీరో సుమన్**

**విద్యార్థులకు కరాటే బెల్టులు అందజేత**



మిర్యాలగూడ,మార్చి 01,( ప్రజాజ్యోతి ): ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుందని సినీహీరో సుమన్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో సుమన్ అకాడమీ కరాటే ఛాంపియన్షిప్ ఆధ్వర్యంలో ప్రభుత్వ, గురుకుల పాఠశాలల విద్యార్థులకు కరాటే బెల్టులను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాను మార్షల్ ఆర్ట్స్ కరాటే అకాడమీ స్థాపించి 50 సంవత్సరాలు అవుతుందని దేశవ్యాప్తంగా ఎంతో మంది విద్యార్థులు,మహిళలు కరాటే నేర్చుకున్నట్లు తెలిపారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతి ప్రాంతంలో కరాటే అకాడమీ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు మహిళలకు ఉచిత కరాటే శిక్షణ అందిస్తున్నామన్నారు. కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మ రక్షణతో,పాటు శారీరక, మానసిక వికాసానికి దోహదపడుతుందన్నారు. దీనివలన ధైర్యం పెరుగుతుందని,ఎంతటి సమస్య, ప్రమాదం వచ్చిన పరిష్కరించుకొనే ఆత్మ ధైర్యం ఉంటుందన్నారు. కులమతాలకు అతీతంగా అన్ని వయసుల వారు కరాటే నేర్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా గిరిజన పేద విద్యార్థులకు ఉచిత కరాటే శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. రాజకీయ పార్టీలు కూడా కుల, మతాలకతీతంగా నడవాలని, కులాల చిచ్చుపెట్టి ప్రజల్లో వైషమ్యాలను సృష్టించవద్దన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులను గౌరవించాలని క్రమశిక్షణతో మెలగాలని కోరారు. ఇప్పటివరకు తాను 800 సినిమాల్లో నటించానని తెలుగులో 100 సినిమాలు పూర్తి చేశానని చెప్పారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్లు బి.సైదులు, కృష్ణ నాయక్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి



కొండ మల్లేపల్లి మార్చి 1 (ప్రజా జ్యోతి): గాన్య నాయక్ తండ గ్రామపంచాయతీ పరిధిలోని బాధ్య నాయక్ కుమార్తె వెన్నెల – బాల నాయక్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లు రామవత్ జగన్ నాయక్ సుమలత భాస్కర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపిటిసి ఇస్లావత్ శంకర్ రతన్ లాల్ తుకారం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు 10 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలి

**సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు.**



మునగాల మార్చి 01 (ప్రజా జ్యోతి): గత నెల 28వ తారీఖున ఖమ్మం సూర్యాపేట జాతీయ రహదారిపై మోతె మండల కేంద్రంలో జరిగిన బస్సు ఆటో ఢీకొన్న సంఘటనలో మరణించిన కుటుంబాలకు 10 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని, గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నగరమెట్ల వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దేవవరం వెంకటరెడ్డి మిట్టగనపుల ముత్యాలు జె నరసింహారావు మండల కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ సైదా డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్ రైతు సంఘం మునగాల గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హుండీ లెక్కింపు

పెన్ పహాడ్ మండలం మార్చి 01(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో శ్రీలక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర ముగియడంతో హుండీ లెక్కించారు. హుండీ



ఆదాయం రూ.2,73,740/- రెండులక్షల డెబ్బై మూడు వెయ్యిల ఏడు వందల నలభై రూపాయలు ఆదాయం వచ్చినట్లు దేవాలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి , మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాం రెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకట్ రెడ్డి,వైస్ చైర్మన్ రాజీవ్ గాంధీ, కీర్తి వెంకట్రావు తెలిపారు. శుక్రవారం జాతర ప్రాంగణంలో హుండీల లెక్కింపు కార్యక్రమం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో లెక్కించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పూజారి బాధరబోయిన గోపయ్య,జాల సైదులు, గొట్టిపర్తి గోవిందు, అనంతుల అంజయ్య,కీర్తి యలమంచయ్య షేక్ చాంద్ పాషా,గోపయ్య, సైదులు, మురళి, పరెడ్డి లింగారెడ్డి, కొండమీది లక్ష్మయ్య, కొండమీది ఎర్ర గోపయ్య, తదితరులు పాల్గొన్నారు

# ఒకేసారి నాలుగు ఉద్యోగాలు సాధించిన సరిత

పెన్ పహాడ్ మండలం మార్చి 01(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని భక్తాలపురం గ్రామ ఆవాస ప్రాంతమైన (యర్రంశెట్టి గూడెం) గ్రామానికి చెందిన,రాజుల జానయ్య పద్మ ల కుమార్తె రాజుల సరిత ఒకేసారి నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఆదర్శంగా నిలిచింది, ఇటీవల ప్రకటించిన గురుకుల డిగ్రీ లెక్చరర్, జూనియర్ లెక్చరర్, పీ.జీ.టి, టి.జీ.టి పోస్ట్ లకు తెలుగు విభాగం లో ఎంపికయ్యింది. ఒకేసారి నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించటం పట్ల గ్రామస్థులు ఆమెను అభినందించారు కష్టపడి చదివిన వారికి కొలువులు తేలికగా వస్తాయని గ్రామ ప్రజలు ఘనంగా ఆమెను అభినందించినారు.



## కోదాడ పిఎసిఎస్ వైస్ చైర్మన్ బుడిగం నరేష్

# ఎమ్మెల్యే పద్మావతి సమక్షంలో కాంగ్రెస్లో చేరిక

**బుడిగం నరేష్ అనుచర వర్గంతో భారీగా కాంగ్రెస్ లో చేరికలు**

**బుడిగం నరేష్ కు పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే పద్మావతి**

**పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి**



కోదాడ టౌన్ మార్చి 1 ( ప్రజా జ్యోతి) :కోదాడ పిఎసిఎస్ వైస్ చైర్మన్ బుడిగం నరేష్ తన అనుచర వర్గంతో గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మావతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గతంలో బీఆర్ఎస్ పార్టీలో ఉన్న ఆయన ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఎమ్మెల్యే పద్మావతి బుడిగం నరేష్ కు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని బుడిగం నరేష్ ను కోరారు. కాగా నరేష్ వెంట పదహారో వార్డుకు చెందిన కార్యకర్తలు నజీర్ సాయి లక్ష్మీనారాయణ ఉమా మహేష్, ఆనంద్ శివ రఘు గోపి శ్రీకాంత్ శ్రీధర్ మున్న తదితరులు నరేష్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు



# వర్గీకరణ సాధించుకున్నప్పుడే అమరులకు నిజమైన నివాళి

**-మాదిగ అమరవీరులకు నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు**

**-నియోజకవర్గ ఇన్చార్జి ఎంఆర్పిఎస్ ఎంఎస్పి కొండపల్లి ఆంజనేయులు మాదిగ**

హుజూర్ నగర్ మార్చి 01(ప్రజా జ్యోతి):ఎస్సీలలో ఏబిసిడి వర్గీకరణ సాధించుకున్నప్పుడే అమరులకు నిజమైన నివాళి అందుతుందని హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎంఆర్పిఎస్ కొండ ఆంజనేయులు మాదిగ అన్నారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని చింతలపాలెం మండలంలో మాదిగ రిజర్వేషన్ పోరాట కోసం అమరులైన అమరవీరులకు ఘన నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి ఎస్సీలను ఏబిసిడి వర్గీకరణ చేస్తా అని చెప్పి నమ్మించి మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మాదిగల ఆగ్రహానికి గురై గాంధీ భవనం పై దాడి చేసిన ఘటనలో ప్రమాదవశాత్తు తీవ్ర గాయపడి మృతిచెందిన పొన్నాల సురేంద్ర మాదిగ దామోదర మాదిగ మహేష్ మాదిగ భారతి మాదిగ కి అమరులయ్యారని వారి ఆశయ సాధనకై ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తప్పకుండా ఎస్సీ వర్గీకరణ సాధిస్తామని సాధించినప్పుడు మాత్రమే మనం అమర వీళ్ళకి ఇచ్చే నిజమైన ఘన నివాళి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా నాయకులు చిత్రాల బాలచంద్రుడు జిల్లా నాయకులు ఏసు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిలక నాగేశ్వరరావు ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి కనితి ప్రశాంతు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మినరల్ వాటర్ ప్లాంట్ పట్టించుకునే వారేవరు?

పెన్ పహాడ్ మండలం మార్చి01(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని లింగాల గ్రామంలో గతములో తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ నీటి సరఫరా పారిశుద్ధ్య విభాగము నుండి లింగాల గ్రామ ప్రజలకు మినరల్ వాటర్ ప్లాంట్ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది.గత రెండు నెలల క్రితం గ్రామ పంచాయతీ సర్పంచ్ గ్రామ ప్రజలకు మినరల్ వాటర్ అందించగా ప్రస్తుతం రిపేరు రావడంతో గత 20 రోజులుగా వాటర్ ప్లాంట్ గేట్లు మూసి తాళాలు వేశారు.గ్రామ స్పెషల్ ఆఫీసర్, పంచాయితీ కార్యదర్శి నీ ప్రజలు అడుగగా మాకు ఎటువంటి నిధులు రాలేదు చెక్కు పవరు రాలేదు మినరల్ వాటర్ ప్లాంట్ రిపేరుకు 40 వేల రూపాయలు అవుతుంది దానికి దాతలు ముందుకు వస్తే రిపేరు చేస్తామని వారు సమాధానం ఇస్తున్నారు. ఏది ఏమైనా వేసవికాలంలో ప్రజలకు మినరల్ వాటర్ అందించవలసిన బాధ్యత అధికారులపై ఉన్నది. గ్రామములో స్ట్రీట్ లైట్స్ కొన్ని స్తంభాలకు పోవడంతో, పైపులైన్లు అస్తవ్యస్తంగా అవడంతో అధికారులు సాధ్యమైనంత త్వరగా మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.





# పే స్కేల్ కొరుతూ నల్లబ్యాడ్జిలతో ఆర్టీసీ సిబ్బంది ఆందోళన

మిర్యాలగూడ,మార్చి 01, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ డిపో,నల్లగొండ రీజియన్ వ్యాప్తంగా అపాయింట్ డే పేస్కేల్ విషయమై శాంతియుతంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నల్ల బ్యాడ్జిలు ధరించి మిర్యాలగూడ ఆర్టీసీ డిపో ఎదుట సిబ్బంది నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రీజియన్ చైర్మన్ కడియం రమేష్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 10న రేవంత్ రెడ్డి బాండ్ బకాయిల నిమిత్తమై 280 కోట్లు మంజూరు చేశారని పత్రికల ద్వారా తెలిసినది కానీ ఇంతవరకు ఆ బాండ్ బకాయిలు ఉద్యోగులకు చెల్లించలేదన్నారు.బాండ్లు ఆఫీసులో ఇవ్వాలని నోటీస్ బోర్డ్ ద్వారా తెలియపరుస్తున్నారు. కొన్ని రీజన్లో మాకు ఎలాంటి ఉత్తర్వులు రాలేదని ఉద్యోగులను అయోమయానికి గురి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని ప్రతి రీజియన్ ఉద్యోగి శాంతియుత వాతావరణంలో ఇటువంటి కార్యక్రమాలు చేసి తమ కోర్కెలు ప్రభుత్వం దృష్టికి వెళ్లేలా కృషి చేయాలన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉద్యోగులు ఎంతో ప్రయాసపడి సంస్థను అభివృద్ధి బాటలో పయనింప చేస్తున్నారు. ఈ పరిస్థితులన్నిటిని గమనించి ప్రభుత్వం ఉద్యోగుల కోర్కెలపట్ల సానుకూలంగా స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు

ఏడిసి చలసాని నాగేశ్వరరావు, టిఐ బ్రిటిష్ రెడ్డి, సేఫ్టీ వార్డెన్ టిఎస్ రెడ్డి,డ్రైవర్లు కేవై రెడ్డి, జనార్ధన్, తిప్పర్తిరెడ్డి, కేయన్ రావు, చిల్లేపల్లి రెడ్డి కండక్టర్లు పారిజాత, సైదమ్మ, స్రవంతి, కనకయ్య, నకిరేకల్ సైదులు, చిల్లేపల్లి సోమయ్య, పేరం రోశయ్య, కడియం రమేష్, గ్యారేజీ ఉద్యోగులు పల్లె సుదర్శన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలల యాజమాన్య సంఘ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉమ్మడి జిల్లా వాసి

కోదాడ రూరల్ మార్చి 01( ప్రజా జ్యోతి): డిగ్రీ పీజీ కళాశాలల యాజమాన్య సంఘ యాజమాన్య సంఘం నూతన అధ్యక్షుడిగా ఉమ్మడి నల్లగొండ జిల్లా భువనగిరికి చెందిన జాగృతి డిగ్రీ %ు% పీజీ కళాశాల కరస్పాండెంట్ బొజ్జా సూర్యనారాయణ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . శుక్రవారం హైదరాబాద్ లో జరిగిన ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సభ్యులు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . కార్యనిర్వాహక అధ్యక్షులుగా శాతవాహన యూనివర్సిటీకి చెందిన శ్రీధర్ రావు , ఉస్మానియా యూనివర్సిటీ పరిధికి చెందిన పరమేష్ , ఉపాధ్యక్షులు గ. నారాయణ గౌడ్ , రవీంద్రలను , ప్రధాన కార్యదర్శిగా కాకతీయ యూనివర్సిటీ పరిధికి చెందిన యాదా రామకృష్ణ , కోశాధికారిగా శంకర్ , ఆర్గనైజింగ్ సెక్రటరీగా భాస్కర్ రెడ్డి లను ఎన్నుకున్నారు . ఈ కార్యక్రమంలో సంఘం పూర్వ అధ్యక్షులు గింజల రమణారెడ్డి , ప్రకాష్ , సుందర్ రాజు , మాజీ కార్యదర్శులు హరిస్మరణ రెడ్డి , విజయభాస్కర్ రెడ్డి , నరేందర్ రెడ్డి మరియు రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు .





## గృహ జ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి**

హాలియా,మార్చి1 (ప్రజా జ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గృహ జ్యోతి పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు.శుక్రవారం ఉదయం నుంచి హాలియా మున్సిపాలిటీలో విద్యుత్ సిబ్బంది వినియోగదారులకు బిల్లులను అందజేస్తున్నారు. ఈ స్కీంను ఫిబ్రవరి 27న సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించినారు.గత నెలలో 200 వందల యూనిట్ల లోపు విద్యుత్ వాడకం వినియోగదారులకు జీరో బిల్లులను అందజేశారు. అనుముల విద్యుత్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జైవీర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.200 వందల యూనిట్ల లోపు విద్యుత్ వాడకం వినియోగదారులకు ఈ నెల సున్నా బిల్ వస్తుందని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉచిత విద్యుత్ అమలు చేయడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి తీరుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు గృహ జ్యోతి పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా పట్టణములో 200 వందల లోపు యూనిట్ల విద్యుత్ వాడకం వినియోగదారులకు జీరో బిల్లులను అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఉచిత విద్యుత్ స్కీమ్ అమలు చేయడంపై వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్,పిల్లి ఆంజనేయులు,పాండు నాయక్,విద్యుత్ ఏఈ, వినియోగ దారులు, తదితరులు పాల్గొన్నారు.

## దాయాదుల మధ్య ఘర్షణ... కత్తి తో దాడి.. ఒకరి పరిస్థితి విషమం

మిర్యాలగూడ, మార్చి 01, ( ప్రజా జ్యోతి ): మిర్యా లగూడ నియోజకవర్గం పరిధిలోని దామరచర్ల మండలం తాళ్ల వీరప్ప గూడెం గ్రామంలో దాయాదుల మధ్య ఘర్షణలో కత్తితో దాడి చేయడంతో శుద్ధబోయిన శ్రీను (45) తీవ్రంగా గాయపడ్డాడు. పరిస్థితి విషమంగా ఉండ టంతో చికిత్స కోసం 108 వాహనంలో మిర్యాల గూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. 108 పైలట్ అజ్ర కుమా ర్, ఈఎంటి స్వప్నలు ప్రాథమిక చికిత్స అందించి ఏరియా ఆసుపత్రిలో జాయిన్ చేశారు. సంఘటన సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# గత ప్రభుత్వ హయాంలో ఐసీడీసీ నిర్వీర్యమైంది

**సిఐటియు జిల్లా నాయకుడు షేక్ యాకుబ్**



గరిడేపల్లి మార్చి 01(ప్రజా జ్యోతి): గత ప్రభుత్వ హయాంలో ఐసిడిసి నిర్వీర్యమైంది అని సిఐటియు జిల్లా నాయకుడు షేక్ యాకుబ్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో అంగన్వాడి వర్కర్స్ ఆయాలు సిఐటియు లో భారీ చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల ఆర్థిక విధానాల మూలాన ఐసిడిసి మొత్తం నిర్వీర్యమయిందని అన్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా అంగన్వాడి టీచర్ల ఆయాల సమస్యలు పరిష్కరించకుండా గత పాలకులు వారిని నిర్లక్ష్యానికి గురి చేశారని అన్నారు. సిఐటియు కార్మిక పక్షాన పోరాడుతుందని,కార్మిక సమస్యలే ప్రధాన ధ్యేయంగా పోరాటం చేస్తామని అన్నారు. సుప్రీంకోర్టు జీవో ప్రకారం ప్రతి టీచర్ కి ఇంటి బిల్లులు వెంటనే చెల్లించాలని, వారి మీద రాజకీయ ఒత్తిడీలు నిలిపివేయాలని అన్నారు.ఈ సందర్భంగా సిఐటియు లో చేరినందుకు వారందరికీ ఆయన అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సరిత,శ్రీలక్ష్మి, పుష్ప, గురవమ్మ,అశ్విని, వెంకటమ్మ, భవాని,నాగమణి, రాణి, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలు... చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**మార్చి6న మృతుడి రెండో కూతురు వివాహం**
**శుభలేఖలు పంచడానికి వెళ్లి వస్తూ**
**ప్రమాదానికి గురైన రాములు**
**ఊట్కూర్ లో విషాదఛాయలు**





నిడమనూరు,మార్చి 01(ప్రజాజ్యోతి): నిడమనూరు మండలం ఊట్కూర్ గ్రామానికి చెందిన రింగ్ రాములు (55) చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం హైదరాబాద్ యశోద హాస్పిటల్లో మృతి చెందాడు. ఫిబ్రవరి 28 న వివాహ లగ్న పత్రికలు ఇచ్చి బంధువులను కుమార్తె వివాహానికి రావాలని కోరారు . తిరిగి ఇంటికి వీరు బైక్ పై వస్తుండగా గ్రామానికి కూత వేటు దూరంలో అనుముల మండలం శ్రీనాధపురం స్టేజీ వద్ద హైదరాబాద్ వైపు వెళ్తున్న వాహనం వీరి ద్విచక్ర వాహన్ని ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఊట్కూర్ కు చెందిన నర్సింగ్ శేఖర్ (35) తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు.రాములుకు తీవ్రగాయాలైయ్యాయి. రాములును మొదట నల్లగొండకు తీసుకువెళ్లారు . అక్కడి నుంచి మెరుగైన వైద్యం చికిత్స కోసం హైదరాబాద్ కు తరలించారు. రెండు రోజులుగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు .గ్రామంలో విషాదఛాయలు అమలు కానున్నాయి.మరో వారం రోజుల్లో శుభకార్యం జరగాల్సి ఇంట్లో ఇంటి పెద్ద మృతితో ఆ ఇంటితో పాటు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఊట్కూర్ గ్రామానికి చెందిన నర్సింగ్ రాములు, పుల్లమ్మ దంపతులకు మహేశ్వరి, మమత ఇద్దరు ఆడపిల్లలు, కాగా పెద్ద అమ్మాయి మహేశ్వరి వివాహం జరిగింది. రెండో కుమార్తె మమతకు మార్చి 6వ తేదీన వివాహం జరిపించడానికి ఏర్పాట్లు చేసుకున్నారు. శుభకార్యం గురించి బందువులను శుభకార్యానికి పిలవడానికి శుభలేఖలు పంచడానికి గ్రామానికి చెందిన బంధువైన అయిన శేఖర్ తో కలిసి వెళ్లారు. కానీ విధి మరోలా మృత్యువు రూపంలో ఇంటి పెద్దను కబలించింది. శుభకార్యంతో పెండ్లి వేడుకలు జరుగాల్సిన ఇంటిలో చావు డప్పులు వినాల్సి రావడం స్థానికులను కలిచివేస్తుంది. గ్రామానికి చెందిన ఇద్దరూ రెండు రోజుల తేడాతో మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. మృతి చెందిన నర్సింగ్ రాములు మృత దేహాన్ని శుక్రవారం రాత్రి గ్రామానికి తీసుకువస్తున్నారు. శనివారం అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

# ఉచిత శిక్షణ కొరకు ధరఖాస్తుల ఆహ్వానం

సూర్యాపేట కలెక్టరేట్,మార్చి 01(ప్రజాజ్యోతి): తెలంగాణ షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ,సూర్యాపేట అద్వర్యం లో నిర్వహించబడుతున్న యస్. సి స్టడీ సర్కిల్ లో గ్రూప్స్- %×, ××, ××× ఒ ×ఎ%, బ్యాంకింగ్ సర్వీసెస్,స్టాఫ్ సెలక్షన్ కమీషన్,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు భర్తీ చేయనున్న ఉద్యోగాల పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ కోసం గడువు మార్చి 6 వరకు ఉన్నదని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కె.లత,స్టడీ సర్కిల్ హానరరీ డైరెక్టర్ సిహెచ్ రాములు ఒక ప్రకటనలో తెలిపినారు.ఆసక్తి గల అభ్యర్థులు వెబ్ సైట్ లో ధరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.ఎంట్రన్స్ పరీక్ష తేది: 10.03.2024 ఆదివారం ఉదయం11:00 గ%శీ% ల నుండి మ 1:00 వరకు జరుగుతుందని తెలిపినారు.పరీక్ష హాల్ టికెట్లు 7 వ తేది నుండి డౌన్ లోడ్ చేసుకోవాలని పేర్కొన్నారు.యస్.సి, యస్.టి, బి.సి, మైనారిటీ కులాలకు చెందిన నలబై ఏళ్ళ లోపు వయసు కలిగిన డిగ్రీ ఉత్తీర్ణులైన,సంవత్సరానికి రూ.మూడు లక్షలు లోపు కుటుంబ ఆదాయం కలిగిన అభ్యర్థులు అర్హులని తెలిపినారు.

ఎంపికైన అభ్యర్థులకు మార్చి 18 నుండి ఆగష్టు 17 వరకు భోజన వసతి కల్పించి శిక్షణ ఉంటుందని తెలిపినారు.అభ్యర్థికి రూ. 2,500/-విలువ కలిగిన స్టడీ మెటీరియల్ ఉచితము గా అందజేయబడును.ఇతర సమాచారం కొరకు హనరరీ డైరెక్టర్ సిహెచ్ రాములు,ఫోన్ నెంబర్: 9989129935 సంప్రదించాలని తెలిపారు.